
# సైజ్ ది బ్రాకెట్!

కొనాల్సినవి ఏం మర్చిపోలేదు కదా' అనుకుని "ఇంకా ఏమైనా తీసుకోవాలా?" అని అనబోయాను నా శ్రీమతి ప్రక్కనే ఉందనుకుంటూ. ఆమెకోసం చూశాను.

"మళ్ళీ ఎప్పుడు కలుస్తావ్, మధూ?" అని అడుగుతోంది ఎవరో అపరిచిత వ్యక్తిని ( నాకు అపరిచిత వ్యక్తి సుమా!) షాపు ముందరి మెట్ల మీద నిలబడి. ఆమె అక్కడకు వెళ్ళడం నేను గమనించలేదు.

"నువ్వు ఎప్పుడు కలవమంటే అప్పుడు, ఎక్కడ కలవమంటే అక్కడ" అని అంటున్నా డతను నా శ్రీమతి వంక అదోలా చూస్తూ.

"ఉష్ ... నెమ్మదిగా మాట్లాడు" అంటోంది నా శ్రీమతి. నాలో ఏదో ఉత్సుకత మొదలయింది. "బాబూ! అది కొంచెం ప్యాక్‌చేసి పెడతావా?" అని అడిగాను షాప్‌లోని కుర్రాడిని. "కొన్ని పది




శివప్రసాద్

చెయ్యమంటారా సార్!" అన్నాడు అతను నవ్వుతూ. నేనూ చిరునవ్వు నవ్వి ప్రవేశ ద్వారం ప్రక్కనే ఉన్న అల్మారాలో ఉంచబడ్డ వస్తువులను చూడటాని కన్నట్టుగా రెండడుగులు ముందుకు వేశాను వాళ్ళ సంభాషణను మరింత స్పష్టంగా వినవచ్చునన్న ఉద్దేశంతో

"ఇది మా అడ్రెస్. మీకు వీలయినప్పుడల్లా వస్తూ ఉండు" అంటూ ఆ కాగితం అతనికి అందించబోయింది. అతను అది తీసుకుంటూ నా శ్రీమతి వేళ్ళని మృదువుగా నొక్కటం నేను గమనించకపోలేదు. 'అయ్ ...' ఒక్కసారిగా మూలిగింది నా హృదయం. కొన్ని క్షణాల క్రితం నాటుకున్న అనుమాన బీజమేదో అంతలోనే వటవృక్షమంత వృద్ధిచెంది నా మనసుని కలవరపెట్టసాగింది. అంతలోనే తమాయించుకుని అతని ముఖాన్ని పరీక్షగా చూశాను. 'అందగాడు మొత్తానికి' అనిపించింది.

"మా వారు షాపులోనే ఉన్నారు. పరిచయం చేస్తానుండు" అంటూ నా శ్రీమతి తలతిప్పబోయే లోపలే "సార్! ప్యాకింగ్ పూర్తయింది" అన్న మాట వినిపించటంతో అతని వైపు వడివడిగా అడుగులు వేశాను.

"సార్! 'బిల్' పే చేశారా?" అని అడిగాడు కుర్రాడు. "అరె! లేదోయ్! మర్చిపోయాను" అని క్యాష్ కౌంటర్ వైపు నడిచి బిల్ పే చేసి ప్యాక్ని రెండుచేతులతో పట్టుకుని మెట్ల దగ్గరికి వచ్చాను. నా మిసెస్ పై మెట్టు మీద ఒక ప్రక్కగా నిలబడి ఉంది. అతను క్రింద నిలబడి ఉన్నాడు.

నేను కావాలనే కసిగా 'ఎక్స్‌క్యూజ్‌మీ' అన్నాను. నా మిసెస్ మరింత ఒదిగి నిలబడి వెనక్కి తిరిగి చూసింది. నేను తీక్షణంగా ఆమె వంక చూపులు ప్రసరించి, ఇంకొక్క క్షణం అక్కడ నిలబడాలనిపించక మెట్లు దిగి స్కూటర్ వైపు నడిచాను. కాలికి ఏదో రాయి తగిలి 'అమ్మా' అని మూలిగాను. అడుగు తప్పి పడబోయాను. 'జాగ్రత్త కుమార్' అంటూ ఆత్రుతగా అరచింది నా శ్రీమతి. దెబ్బ గట్టిగానే తగిలింది. 'వెధవ బతుక్కి సినిమాల్లోలాగ 'సింబాలిక్ షాట్' కూడాను' అని అనిపించింది.

"ఆయనే నా హజ్బెండ్" అని అతనితో చెప్పటం నాకు వినిపించింది. "ఐ సీ!" అన్నాడు అతను ఆశ్చర్యంగా. 'భారంగా' అడుగులు వేస్తూ స్కూటర్ని చేరాను. ప్యాక్‌ని స్కూటర్‌కి కట్టే పనిలో నిమగ్నమయ్యాను.

జాగ్రత్తట! జాగ్రత్త! హు! పట్టపగలే పరాయి మగాడు నా సతిచేతిని పట్టుకుంటే నేనేమీ చేయలేక నాలో నేనే గొణుక్కుంటున్నాను. ఎందుకని ఏమీ చేయలేకపోయాను!? నా మిసెస్ మీద నాకు కల మమకారం అటువంటిదా? లేక ఆ పరాయి మనిషితో తలపడితే అది సంస్కార హీన మనిపించుకుంటుందనా? లేక సంస్కారం ముసుగులో తలపడలేని పిరికితనం వల్లనా? నా పక్క వాడిని చంపేయాలని కసిగా ఉన్నా, అలా నడిరోడ్డు మీద పడుకోబెట్టి ముక్కలు ముక్కలు చేసేయాలన్న కుతకుతలో నాలో నేనే ఉడికిపోతున్నా నన్ను నేను శాంత పరుచుకునేందుకు ఉపయోగించిన హిపోక్రసీ వల్లనా? అసలిన్ని ప్రశ్నలేల? నా శ్రీమతి వాడిని చూడనేల? చూచెనుపో! పలకరించనేల? పలకరించెను పో! ఇంటికి రమ్మని అననేల? రమ్మని వూరకునక చిరునామా ఇవ్వనేల? ఇచ్చెనుపో! ఇచ్చినది తీసుకొనక వాడు నా సతి చేయి స్పృశించనేల? స్పృశించెనుపో! ఆ దృశ్యం నా కంట పడనేల? పడెనుపో! మరి నేనింత చిత్రహింసకు గురిఅవ్వనేల? (ఎందుకా! ఎందుకేమి టంట!? నా శ్రీమతి నామం 'చిత్ర' కాబట్టి) చిత్రా! చిత్రా! నన్ను హింసించెదవా!? అయ్యారె! ఇదేమి విచిత్రం... ఇదెక్కడి ప్రారబ్ధం ... చే! చేతిలో గద ఉంటే బావుండేది. వాడి శిరస్సుపై మోది ఏ ఉడిపి హోటలుకో చట్నీగా సప్లై చేసి ఉండేవాణ్ణి!

నా కోపాన్ని త్రాడుపై ఉపయోగించటంతో అది కాస్తా తెగి వూరుకుంది. అవునూ! మన తెలుగు వాళ్ళు 'నీ త్రాడు తెగ' అన్న ఫ్రేజుని ఏదో సందర్భంలో ఉపయోగిస్తారేమో! త్రాడు తెగటమంటే... నేను చిత్ర హింసకు గురయి మరణించిన రోజున ... నా శ్రీమతి మెడలోని త్రాడు ( ఐయామ్ సారీ ) మంగళసూత్రం!) తెగకుండునా? బాబోయ్! ఈ


# ఎల్. కె. ఎస్. బంగారం
## చేతిలో రొక్కమే!

గ్యారంటీ గల
**22 కారట్ల బంగారు ఆభరణాల కొరకు**

LKS

**L.K.S Jewellers**
Gold Jewels & Diamonds
138, N S C BOSE ROAD MADRAS-1

సందర్శించండి :
ఎల్. కె. ఎస్. జ్యువలర్స్,
*138, ఎన్. ఎస్. సి. బోస్ రోడ్డు,*
*మద్రాసు-600 001.*

రాజన్ని సింబాలిక్ సీన్లా! విశ్వనాథ్ కూడా ఇన్నిషాట్ల ఇంత తక్కువ వ్యవధిలో సెల్యులాయిడ్ మీద చూపించలేడేమో ( విశ్వనాథ్‌గారూ! క్షమించాలి! ఏమిటో ... నా మనసేం బాగోలేదు ... మీ శక్తిని శంకిస్తున్నానని అనుకోవద్దు... నా పరిస్థితి అలా ఉంది మరి.. )

తెగిన త్రాటిని ముడివేసే ప్రయత్నం! పగల బోయే మనసుకి ముందుగానే అతుకువేసి ఉంచాలన్న ఆరాటం. బ్రద్దలయిన అద్దం అతుక్కోవచ్చేమో కాని పగిలిన మనసు అతుక్కోవడం కష్టం అన్నాడు ఆత్రేయ. ఆయనేమిటి? మనసున్న ఏ మనిషైనా ఆ మాట అనక తప్పదేమో అనిపిస్తోంది.

“కుమార్! మీట్ మై ఫ్రెండ్ మధుబాబు ...” అంది అక్షరాలా నా శ్రీమతి. మధుబాబు! పిడుగు పడినట్టయింది. ఉహూ! పిడుగులతో పోల్చడం సమంజసం కాదు. నిజం చెప్పాలంటే మధుబాబు పేరు వినగానే ఇరాన్ ఇరాక్‌ల యుద్ధం మానేసి ఆ బాంబులన్నీ నా మనసుపై వేసినట్టయింది.

చేసేది లేక చేస్తున్న పని వదిలేసి పెదిమలపై చిరునవ్వు చిందిస్తూ ( మీరు మరీను ... అలా చదువుకుంటూ వెళ్ళిపోతే ఎలా చెప్పండి? అటువంటి దుర్భరపరిస్థితిలో ఏ మగాడైనా చిరునవ్వు ఎలా చిందించ గలడు చెప్పండి! పోనీ నే నేమైనా ఏయన్నార్‌లా గొప్ప యాక్టర్నా? మామూలు మనిషిని ... అందులోనూ ఇది జీవితం! ) లేచి నిలబడి కరచాలనం చేశాను. ఏమన్నానో తెలుసా అండీ! “ప్లీజ్డ్ టు మీట్యూ!” ( అనక తప్పదు కదండీ! అలాగనకుండా లాగి లెంపకాయ కొట్టాననుకోండి. ‘ఛీ! వీడూ మనిషేనా? చెయ్యి నొక్కినంత మాత్రాన చాచి కొడతాడా! సంస్కార హీనుడు!’ అంటూ నల్గురూ నన్నాడి పోసుకుంటారు కదాండీ! అందుకే ... ఆ నలుగురి మెప్పు పొందడంకోసం, కుమార్ సంస్కారవంతుడు అని అనిపించుకోవడం కోసం, ఎవడో ఒక రాస్కెల్ నే తాళికట్టిన నా శ్రీమతిని నా ముందే స్పృశిస్తుంటే నేను నోర్మూసుకోక తప్పదు కదండీ! అవతలి మనిషి సంస్కార హీనుడయినా నేను కాకూడదు కదండీ )

‘‘లారీ కింద పడి ఆ మనిషి నజ్జునజ్జయిపోయాడు, అబ్బ! ఘోరమైన దృశ్యమనుకో! చూడలేకపోయాను’’ అని మీ మిత్రుడు వికల మనస్సుతో వివరిస్తుంటే మీరంతగా పట్టించుకోకపోవచ్చు. మీ మనసు చలించకపోవచ్చు. కాని అటువంటి దృశ్యం మీకు మీరుగా చూసిన క్షణం మీ మనసు గిలగిల్లాడుతుంది. ప్రాణం జివ్వుమంటుంది. చిత్ర మధుబాబు గురించి గతంలో నాకు చాలా విషయాలు చెప్పింది అని అనడం కంటె తన గురించి మధుబాబు గురించి కలిపి చెప్పిందనడం సముచితం. ఈ మధుబాబుని ఆ లారీగ వూహించుకుని నా మనసే ఆ నజ్జునజ్జయిన మనిషనుకుంటే పైన చెప్పిన ఉదాహరణ ప్రస్తుత నాలోని పరిస్థితికి ఒక చక్కని ఉపమానంగా మిగిలిపోవచ్చు.

నేను మరల త్రాడు ముడివేసే ప్రయత్నం చేయబోయాను. మధుబాబు చొరవగా ఆ త్రాడుని

## ఓదార్పు

సంగీత కచ్చేరి అయిపోగానే ఫిడేల్ వాద్యగాణ్ణి పట్టుకొని ఒక సభికుడు ‘‘నిర్మొహమాటంగా మాట్లాడుతున్నందుకు ఏమి అనుకోవద్దు గాని, మీ వాయిద్యం మాత్రం ఏమి బాగాలేదు సుమండీ. ఇంత చెత్త ముందెన్నడూ వినలేదు’’ అన్నాడు కటువుగా.

తోటి సభికుడొకడు తొందరగా కలగజేసుకొని—‘‘ఆయన మాటల్ని ఆట్టే పట్టించుకోకండి, ఆయనేం మాట్లాడుతున్నాడో ఆయనకే తెలియదు. విగతావా రచే మాటలు చిలకలాగా వల్లిస్తాడు’’ అని ఫిడేల్ వాద్యగాణ్ణి ఓదార్చ చూశాడు.

- ప్రవీర్

తన చేతిలోకి తీసుకుని చిటికలో ముడివేసి చక్కగా కట్టాడు. నాకు ఇది కూడా ఒక సింబాలిక్ సీన్ లాగానే తోచింది. నేను వేయలేని ముడిని మధుబాబు వేశాడు. అంటే ... నే పోయాక నా శ్రీమతిమెడలో తను మరల మూడు ముళ్ళు వేస్తాడా!? నో .. నేను చావకూడదు... ఏమిటో ... తెలుగు సినిమాలు చూడటం మొదలెట్టాక నా మనసు బలహీనమైపోయింది.

అతనికి ‘థాంక్స్’ చెప్పి ‘అప్పుడప్పుడు వస్తూండండి’ అని స్కూటరు స్టార్టు చేశాను. “మధూ! పిలిచినప్పుడల్లా వస్తూండు! సీ యు...బై బై” అంది నా మిసెస్. స్కూటర్ వేగం పుంజుకుంది స్కూటర్ ప్రస్తుతం నడుస్తున్నది పెట్రోలుతో కాదు నాకో పాగ్నితో! “కుమార్! కొంచెం నెమ్మదిగా డ్రైవ్ చెయ్యరాదూ! తీరా ఇంటికెళ్ళాక చూసుకుంటే వెనక నేను కనపడకపోవచ్చు” అంది చిత్ర. పరిస్థితి మామూలుగా ఉండుంటే నేను ఆమె జోకుకి నవ్వి ఉండేవాణ్ణి. కాని ... ఎలాగైతేనేం? ఇంటికి ఇద్దరం క్షేమంగా చేరాము. బాత్రూంలోకి దారి తీశాను. తువ్వాలుతో ముఖం తుడుచుకుంటూ బెడ్రూంలోకి అడుగు పెట్టాను. నేనువాల్చాను.. హైస్కూలు రోజుల్లో లెక్కల మాస్టారు నో విషయం చెబుతూ ఉండేవారు. అప్పట్లో దాని అర్థం నాకు బోధపడేది కాదు.

‘‘ఒరేయ్ ... బ్రాకెట్ ఇక్కడ మూయాల్సింది అక్కడ మూశావేంట్రా? లెక్కంతా తలక్రిందులు చేశావు కదురా ఇడియట్! బ్రాకెట్ ఎక్కడ మూయ్యాలో తెలియని నీకు కాంపోజిట్ మాథమెటిక్స్ ఎందుకురా చవటా? ఈ జీవితం కూడా కాంపోజిట్ మాథమెటిక్స్ లానే చాలా క్లిష్టమైనది ఈ లెక్కలు చెయ్యలేని వాడివి జీవితంలో ఏం సాధించగలవు? ...

మాస్టారు అన్నిమాటలంటుంటే నాకు కళ్ళలో నీళ్ళు తిరిగాయి. చిన్నమొగమేశాను.

‘‘ఒరేయ్ కుమార్! నేను నిన్ను తిడుతున్నాననుకోకురా! ఎంత గొప్పవారికైనా కష్టాలు తప్ప



వట్టే నీలాంటి తెలివైన వాడికి కూడా పరిష్కారం చెయ్యలేని లెక్కలు ఎదురవుతాయి. కొంచెం కష్టపడితే అదే అర్థమవుతుంది. నీతో పొరపాట్ని లెక్కగట్టాలని అలా మాట్లాడాను కాని నిన్ను అవమానించి బాధపెట్టాలని కాదురా! నీవు పొరపాటుగా బ్రాకెట్‌ని స్థాన భ్రంశం చేసి ఉండొచ్చు అంటే నీవు ఆ లెక్క చేస్తున్నప్పుడు నీ ఏకాగ్రత దెబ్బతిన్న దన్నమాట. అంటే ఆ సమయంలో నీవేదో ఆలోచిస్తున్నా వన్నమాట ... అని మాస్టారు అంటూండగానే “నిజం” మాస్టారూ! నిన్నరాత్రి మా నాన్న కొట్టాడు నన్ను, నాకు అస్తమానూ అదే గుర్తు వస్తూంది’’ అని నిజం చెప్పేశాను.

‘‘నాకు తెలుసురా! నువ్వు తెలివి తక్కువవాడివి కావు. కాకుంటే ఆ సమయంలో అది గుర్తుకు రావటం వల్ల ఈ పొరపాటు జరిగింది. ఒరేయ్... బ్రాకెట్ గురించి నీకు చాలా చెప్పాలిరా! ప్రతిరాత్రి తెల్లారుతుంది. ప్రతి పగలు రాత్రి అవుతుంది. అంటే రెండు రాత్రుల మధ్య పగలు ఉంది. అలాగే రెండు రోజుల మధ్య ఒక రాత్రి ఉంది. అంటే ఆ పగటికి ఈ పగటికి మధ్య కల బ్రాకెట్‌లో రాత్రి ఉంది. రెండో పగలు బ్రాకెట్ మూయ్యకుంటే ఈ చీకటికి అంతం లేదు. అలాగే నిన్న జరిగిన సంఘటనకి బ్రాకెట్ మూయ్యకపోతే నీ బాధకి అంతుండదు నీ బాధ తగ్గకుంటే ఇలాగే తప్పులుచేస్తూపోతావ్. మార్కులు తక్కువ వస్తాయి. అందుకే నిన్నటిది నిన్నటితోనే మరచిపోవాలి. దీనిని చదువులో వర్తింప చేయకు సరేనా’’ అంటూ మాస్టారు నవ్వుతూ నా వీపు చరిచారు.

వివాహం పూర్వం చిత్రకు, నాకు పరిచయం లేకపోయినా ఆమె ఏమిటో, ఆమె మనసేమిటో నాకు పెళ్ళయిన మొదటి వారంలోనే విదితమయింది. ఆమె నిష్కపటి అన్నది నిర్ద్వంద్వమైన విషయం.

‘‘కుమార్! నేను మధుబాబు అనే అతన్ని ప్రేమించాను. నీ కంటె బాగుంటాడు. మంచి ఉద్యోగం చేస్తున్నాడు. కాని కులం వేరవ్వటంతో ఎదిరించి పెళ్ళి చేసుకునే ధైర్యం లేక మా వాళ్ళు కుదిర్చిన సంబంధాన్ని మారు మాట్లాడకుండా ఒప్పుకున్నాను. అతనికి ఈ విషయం చెప్పగానే హతాశుడయ్యాడు. ఎక్కడికైనా వెళ్ళిపోయి వివాహం చేసుకుందామన్నాడు. కాని, నన్ను కని—పెంచిన తల్లి తండ్రులు,నన్నెంతగానో ప్రేమించే నాతల్లితండ్రులు కులాంతర వివాహానికి ఎంతమాత్రమూ సమ్మతించరని నాకు తెలుసు. అందుకే నా జన్మ దాతలకి మనఃక్షోభ మిగల్చలేని ఒక నిస్సహాయ స్థితిలో మధుబాబుని వారించాను. ఆవేశం తగ్గించుకోమన్నాను. ప్రేమకి అర్థం వివాహం కాదని, జీవితాంతమూ ప్రేమిస్తూనే ఉండొచ్చని, నిన్నెప్పటికీ మరిచిపోనని అంటూ ఏవేవో కబుర్లు చెప్పి అతన్ని శాంత పరిచాను. చివరికి నీతో వివాహమయింది. కుమార్! వన్‌థింగ్ ఐ ఉడ్ లైక్ టు మేక్ క్లియర్ టుయు. ఐ నెవర్ బిలీవ్ ఇన్ హిపోక్రసీ. నైదర్ ఐ విల్. వన్‌షుడ్బి ఫ్రాంక్. అందుకే నా గతం నీ కీ రోజు చెప్పేస్తున్నాను మనసు విప్పి. కొన్ని కొన్ని నిజాలు భరించలేనివిగా ఉంటాయి. ఐ నో యిట్! కాని అవతలి మనిషి

నేను చెప్పబోయే నిజం విని తట్టుకో గలడో, లేడో అసలు ఆలోచించేంత ఓపిక నా కుండదు. నిజానికి నాకు తెలుసు—నా వివాహం అతనితో కాదని. అయినా అంతో ఇంతో అతని కోసం ఆరాటపడే దాన్ని. ఆ విషయమే అతనితో చెప్పేసేదాన్ని. అతని కంటె ముందుగా నేనే అతనితో 'ఐ లవ్యూ' అన్నాను. అంతే! అతనికి నాపై ప్రేమ మరింత ఉధృత మయింది. పిచ్చిగా తిరిగేవాడు నా కోసం. నేను కావాలనే కొంచెం దూరమవ్వాలని ప్రయత్నించాను. అది అతను పట్టించుకునే వాడు కాదు. ఏది ఏమైతేనేం? వివాహం నీతో అయింది. నేను అతన్ని మోసగించాను కదూ! ఏమంటావ్, కుమార్?"

"చిత్రా! పెళ్ళయిన మొదటి వారంలోనే ఇటు వంటి నిజాలు తెలిస్తే—నువ్వు చెప్పినట్టుగా—తట్టు కోవడం కష్టం. ఇంకా ఏమైనా నిజాలు...ఐమీన్... ఇప్పుడు...నీ కిన్నో నెల..." అని భయం భయంగా అడిగాను.

చిత్ర కళ్ళలో గిరుక్కున నీళ్ళు తిరిగాయి. అవి చెంపలమీదినుంచి జలజలా రాలి పడ్డాయి. నా ఒడిలో తలపెట్టి వెక్కి వెక్కి ఏడవసాగింది. నేను ఆమెని ఏమని అనునయించాలో నాకు బోధ పడలేదు.

"చిత్రా! ఐయామ్ సారీ!" అన్నాను.

ఆమె నా కళ్ళలోకి సూటిగా చూస్తూ—"కుమార్! నేను మధుబాబుని మోసగించానేమో కాని, నిన్ను మోసగించలేను! బిలీవ్ మీ" అని అర్థించింది.

"చిత్రా! అయామ్ ఎక్స్ట్రీమ్లీ సారీ!" అన్నాను తేలిక పడిన మనస్సుతో, ఆమెని నొప్పించి నందుకు బాధ పడుతూ.

"కుమార్! నాకు నీ ప్రేమ, అనురాగం కావాలి. లేకుంటే నేను జీవించలేను" అంది.

"నో ప్రాబ్లమ్!" అన్నాను నవ్వుతూ. ఆ తరవాత చిత్రకూడా గలగలా నవ్వేసింది.

"కుమార్! కాఫీ తీసుకో!" అంది చిత్ర పక్కనే కూర్చుంటూ. తనూ కాఫీ సిప్ చేయసాగింది.

"ఏమిటి, కుమార్! డల్‌గా ఉన్నావేం? తల నొప్పిగా ఉందా?" అంది ఆందోళనగా.

నాకు నవ్వొచ్చింది తలనొప్పి అనగానే. క్షణకాలం పాటు ఉందనాలో, లేదనలో అర్థం కాలేదు. చిరునవ్వు నవ్వాను లేదన్నట్టుగా.

"ఏమిటో! షాపు నుంచి బయటికి వచ్చిన దగ్గర నుంచి నీ ప్రవర్తనలో కొంచెం మార్పొచ్చి నట్టుగా అనిపిస్తోంది. ఏ మై కరెక్ట్!" అంది


"హో ట్వాస్ టు యువర్ ఇమాజినేషన్, మై డియర్" అన్నాను కొంచెం ఎగతాళిగా.

"ఏమైనా కొత్తవారు కొందరు పరిచయమైతే తలనొప్పి రాక తప్పదు! ప్రవర్తనలో మార్పు సంభ వించక తప్పదు" అన్నాను.

"మధుబాబు నీకు కొత్తేమిటి? అతను నా మాజీ ప్రియుడని నీ కెప్పుడో చెప్పానుగా!"

"అవుననుకో. వినటం వేరు, స్వయంగా చూడటం వేరు" అన్నాను అర్థోక్తిగా.

"ఇదుగో, కుమార్! నీ కా రోజే చెప్పాను! పిచ్చి పిచ్చి ఆలోచనలకి తావిచ్చావంటే నా మీద ఒట్టే!"




"అంతే నంటావా!?"

"అఫ్‌కోర్స్! అంతే!" అంది.

నాకు ఆ ఒక్క మాట చాలు. రిలాక్స్ అయినట్టు ఫీలయ్యాను. లేచి కాఫీ సిప్ చేయసాగాను.

"కుమార్! మధుబాబు ఎప్పుడు లేనిది ఈ రోజు వింతగా ప్రవర్తించాడు" అంది.

"ఈజిట్!" అన్నాను నా కేమీ తెలియనట్టుగా. నాకు తెలుసు చిత్ర ఆ విషయం గురించి చెబు తుందని.

"అతను నేను అడ్రసు కాగితం ఇచ్చేటప్పుడు నా చేయి నొక్కాడు. తెలుసా!" అంది. ఆమె నిష్కపట త్వాన్ని మనసులో ఆమెను అభినందించకుండా ఉండ లేకపోయాను. ఆమెకు నా సంస్కారంపై గల నమ్మకానికి మురిసి పోయాను.

"ఏమిటో, కుమార్! ఐ పిటీ మధుబాబు! అతనికి వివాహమయింది కాని, హేపీగా ఉన్నట్టనిపించ లేదు. నన్ను వివాహం చేసుకోలేకపోయినందుకు అత నిప్పుడుకూడా బాధ పడుతూనే ఉన్నాడని అతని మాటల ద్వారా గ్రహించాను. బట్ యు నో! నా కలా అనిపించ లేదు. ఎందుకంటావ్?"

"ఏమో! నా కెలా తెలుసు? నువ్వే చెప్పు" అన్నాను.

"ఇటీజ్ సింపుల్, డియర్! నాకు మధుబాబు దొరక్కపోయినా ఒక మంచి కుమార్ దొరికాడు. కాని అతనికి చిత్రని మరిపించే, అతన్ని మురిపించే అమ్మాయి దొరకలేదు."

"అంటే నీలో అంత శక్తి ఉందన్న మాట!" అన్నాను మెచ్చుకోలుగా.

"ఆ. నువ్వేం పొగడక్కర్లేదు. నేను అనుకున్నది చెప్పాను."

"నువ్వు చెప్పిందే నిజమయితే అతను రోజూ వచ్చి నీ దర్శనం చేసుకుంటాడేమో! చేయి నొక్కిన వాడు మరింకేమైనా—"

"షటప్ యువర్ మవుత్" అంది కోపం ప్రదర్శిస్తూ.

"ఆఫ్టరాల్, చెయ్యి ముట్టుకున్నంత మాత్రాన ఇంత నీచంగా ఆలోచిస్తావా? ఇంతేనా నీ సంస్కారం? నన్ను అనుమానించావ్, కుమార్" అంది ఆవేశంగా చిత్ర.

"కమాన్, చిత్రా! నా ఉద్దేశం అది కాదు అతను దొంగ గాని ఉన్నాడు. అదీ నా భయం.'

"అయితే మాత్రం...నా మీద నీ కున్న నమ్మక మింతేనా?"

"ఇంక ఈ విషయం మరిచిపోదాం. సరేనా!"

"నిజంగా!"

"అఫ్‌కోర్స్! నిజంగానే."

• • • •

స్కూటర్ టైరు పంచరైంది. స్పేర్ లేక పోవటంతో ఆఫీసుకి దగ్గర్లో ఉన్న మిత్రుని ఇంట్లో దానిని వదిలి బస్ స్టాప్ వైపు బయలుదేరాను.

బస్ దిగి ఇంటి వైపు నడిచాను. బజర్ నొక్కబోయాను. ఎవరివో మాటలు వినపడు తున్నాయి. టైరు పంక్చరయి నప్పుడే అనుకున్నాను. ఏదో కీడు సంభవించవచ్చని.

"మీ ఆయన వచ్చే టైమయ్యిందేమో—నే నింక వెళ్ళిపోతాను, చిత్రా" అంటున్నారు ఎవరో. ఆ గొంతు మధుబాబుదిగా పోల్చుకున్నాను. నా అనుమానం నిజమయ్యింది. నా గుండెలో ఏదో ఉద్వేగం.

"చిత్రా! నే వచ్చిన కారణ మేమంటే...ఐయామ్ సారీ, చిత్రా."

"దేనికి?" అంది చిత్ర.

"అదే—నీవు పరస్త్రీవి. ఆ విషయం విస్మరించి నీ చేయిని తాకాను. నీ మనసు గాయపరిచానేమో! నన్ను క్షమించు!"

"టూ మచ్, మధూ! ఇంతేనా నీ స్వార్థం నేను కంది" అంటూంది చిత్ర. వారిద్దరి మాటలు వింటూంటే నా ఒళ్ళు మండిపోసాగింది. శరీరం ఆవేశంతో కంపించ సాగింది. పిడికిళ్ళు బిగుసుకో సాగాయి.

"వివాహం జరగటానికి ముందు ఎవరికి ఎవరితో ముడి పడి ఉందో తెలుసుకోవడం కష్టం. మనం ఆ నాడు ఒకర్నొకరు ఇష్టపడ్డాం. వివాహం చేసు కుందామనుకున్నాం. కాని ఒకరం మరొకరికి దక్క లేదు. బట్ యు నో! ఐ యామ్ హేపీ. కుమార్ ఉత్తముడు. మనిద్దరం ప్రేమికుల మన్న సంగతి అతనికి తెలుసు. అతను నన్ను పూర్తిగా అర్థం చేసుకున్నాడు. అదే నా సంతోషాని క్కారణం. ఇంక మన పరిచయమంటావా? అది నశసి పోవాలని నేను కోరుకోవడం లేదు. నీ వెప్పుడూ నాకు ఆత్మీయుడవే! కాని, నేను మరొకరి భార్యను. ఆ విషయం నేనూ గుర్తుంచుకోవాలి. నీవూ గుర్తుంచుకోవాలి. ఎవరి ధర్మం వారు నిర్వర్తించాలి. ఇది గీతా బోధ అవ్వచ్చు, లేక చిత్ర బోధ అవ్వచ్చు. నీ భార్యను సంతోష పెట్టు. నీవు సుఖపడు! ఇంతకు మించి నీ లాంటి సంస్కారికి నేను ఏం చెప్పినా బాగోదు!"

అవి చిత్ర మాటలు. నా శ్రీమతి మాటలు మూటలు. అటువంటి భార్యను అభినందించకుండా ఎలా ఉండగలను? ఎంత సునిశితంగా అతనికి ఆ మాటలు చెప్పింది!

"అఫ్‌కోర్స్, యు ఆర్ కరెక్ట్! నీ మాటల మీద నా కెప్పుడూ గౌరవం ఉంది. కాని నిన్ను ప్రతి వారం కలవ వచ్చని ఆశించాను. అది సమంజసం కాదేమో! కుమార్ ఎంతటి సంస్కారి అయినా మన పూర్వ పరిచయం అతనికి తెలిశాక నా ఉనికి అతను భరించలేడేమో! అందుకే మరల ఎప్పుడూ నీ వద్దకు రాను. నీ జీవితం సుఖంగా సాగిపోవటమే నా క్కావలసింది. నేను నీ ఆత్మీయుడనని అన్నావు. నా కదే పది వేలు! సీ యు."

"కూల్ప్! పరవాలేదు. మా [illegible] మయింది. నేను చెప్పాగా! [illegible] సంస్కారి కాదు. ఏమీ అనుకోరు."

ఇంక ఏమనుకోగలను? ముగ్గురిలో [illegible] నంతు అయినప్పుడు మూడో వాడు కాకుండా పోగలడా? ఆనందంగా బజర్ నొక్కాను—చిత్ర గలానికి బ్రాకెట్ మూస్తూ.

✽